

2 లో

# తర్లుపాడు ఎంపీడీవో సస్పెన్షన్

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
సెప్టెంబర్ : 10 బుధవారం సంపుటి : 29 సంచిక : 210

# రైతుల ఉసురు కూటమి ప్రభుత్వం కు తగలక తప్పదు




- యూరియా బ్లాక్ చేసి రైతులను నట్టేట ముంచిన కూటమి ప్రభుత్వం
- భారీ ర్యాలీ తో వచ్చి సబ్ కలెక్టర్ కి వినతి పత్రం అందచేసిన నాయకులు
- పాల్గొన్న ఎమ్మెల్యే తాటిపర్తి, మాజీ ఎమ్మెల్యే లు అన్నా, కెపి

అగ్ని న్యూస్,మార్కాపురం (సెప్టెంబర్ 9): కూటమి ప్రభుత్వంలో రైతులకు కష్టాలు కన్నీళ్ళే మిగులుతున్నాయని, రైతుల ఉసురు కూటమి ప్రభుత్వం కు తగలక తప్పదు అని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ధ్వజమెత్తారు. మంగళవారం రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు ఎర్రగొండపాలెం, మార్కాపురం , గిద్దలూరు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్దసంఖ్యలో మార్కాపురం చేరుకున్నారు. యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్, మార్కాపురం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి అన్నా రాంబాబు, గిద్దలూరు వైఎస్ఆర్సిపి ఇన్చార్జి కేపీ నాగార్జున రెడ్డి ల నేతృత్వంలో ముఖ్యనేతలు సబ్ కలెక్టర్ త్రివినాగ్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. అన్నదాతకు 2 లో

# రైతులకు నాణ్యమైన ఎరువులు..యూరియాను నిర్దిష్ట ధరలకు అందించటమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు

– కలెక్టర్ తమీమ్ అన్సారియ





అగ్ని న్యూస్,ఒంగోలు (సెప్టెంబర్ 9): రైతులకు సకాలంలో నాణ్యమైన ఎరువులను, ముఖ్యంగా యూరియాను నిర్దిష్ట ధరలకు అందించటమే లక్ష్యంగాప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియ స్పష్టం చేశారు.ఈ విషయంలో ప్రైవేటు డీలర్లు కూడా నిబంధనల మేరకు పని చేస్తూ అధికార యంత్రాంగానికి సహకరించాలని ఆమె కోరారు.జిల్లా లోని ఎరువుల డీలర్ల తో మంగళవారం ప్రకాశం భవనంలో ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఖరీఫ్ వ్యవసాయ సీజన్ ఊపందుకోవటం, ఎరువుల అవసరము - లభ్యత, షాపుల నిర్వహణ తీరు, 2 లో

# రైతులు యూరియా కోసం క్యూలో నిలబడితే...బఫే భోజనం కోసం అంటూ మాట్లాడుతారా?



– సీఎం, వ్యవసాయ శాఖ మంత్రి పై బూచేపల్లి, దద్దాల ఫైర్

అగ్ని న్యూస్,కనిగిరి (సెప్టెంబర్ 9): రాష్ట్రంలో రైతాంగం ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై, ముఖ్యంగా యూరియా దొరక్క రైతులు పడుతున్న తీవ్ర ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం కోసం పార్టీ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం కనిగిరి లో దర్శి శాసనసభ్యులు ప్రకాశం జిల్లా వైయస్ఆర్సీపీ అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, కనిగిరి నియోజకవర్గం వైయస్ఆర్సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆధ్వర్యంలో అన్నదాత పోరు కార్యక్రమాన్ని నిర్వహించారు.ముందుగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ ఇంటి వద్ద నుండి పామూరు బస్టాండ్ మీదుగా ఆర్డీవో కార్యాలయం వరకు రైతులతో కలిసి ర్యాలీగా వెళ్లి ఆర్డీవో కార్యాలయం లో డి ఏ ఓ బాలాజీ కి వినతి పత్రం అందించడం జరిగింది.అనంతరం దర్శి శాసనసభ్యులు జిల్లా వైయస్ఆర్సీపీ అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, కనిగిరి నియోజకవర్గం వైయస్ఆర్సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ లు మీడియాతో మాట్లాడుతూ రైతులు సంక్షోభంలో ఉంటే ముఖ్యమంత్రిగా చంద్రబాబుకు గానీ, వ్యవసాయ మంత్రిగా అచ్చెన్నాయుడుకు గానీ ఏ మాత్రం చీమకుట్టినట్టయినా లేదనీ. రైతులు క్యూలో నిలబడితే దాన్ని బఫే భోజనంతో పోల్చిన అచ్చెన్నాయుడు అసలు మంత్రి పదవిలో కొనసాగేందుకు అర్హుడేనా? రైతులు ఇబ్బందులు ఉంటే ఆయనకు భోజనం గుర్తుకు రావడం దౌర్భాగ్యం అన్నారు.రాష్ట్రంలో టీడీపీ కూటమి ఏర్పడిన నాటి నుంచి వ్యవసాయ రంగంలో సంక్షోభం మొదలైందని, విత్తనాలు మొదలు, పంటలు అమ్ముకునే వరకు రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నా రన్నారు. ఇప్పుడు సాగు సీజన్ ఆరంభమైనా ఎక్కడా యూరియా దొరక్క రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని, రోజంతా క్యూలో నిల్చున్నా, ఒక్క బస్తా కూడా దొరకడం లేదని, మామూలుగా రూ.200 ఉండాల్సిన

5 లో

## తర్లుపాడు ఎంపీడీవో సస్పెన్షన్

మొదటి పేజి తరువాయి ....

అగ్ని న్యూస్,తర్లుపాడు (సెప్టెంబర్ 9): తర్లుపాడు ఎంపీడీవో ఎం చక్రపాణి ప్రసాద్ ను సర్వీస్ నుండి సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.తన కార్యాలయంలో మహిళాకంటింజెంట్ వర్కర్‌పై లైంగిక వేధింపులులో ఎంపీడీవో పై కేసు నమోదు అయింది.స్థానిక ఫిర్యాదు కమిటీ విచారణ నిర్వహించి ప్రాథమిక విచారణలో సాక్ష్యాలను పరిగణనలోకి తీసుకుని సర్వీస్ నుండి పబ్లిక్ సర్వీసెస్ అధికారులు తొలగించినట్లు సమాచారం.

### రైతులకు నాణ్యమైన ఎరువులు..యూరియాను నిర్దిష్ట ధరలకు అందించటమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు

మొదటి పేజి తరువాయి ....

ఉల్లంఘిస్తే ఎఫ్.సి.ఓ.-1985చట్టం ప్రకారం తీసుకునే చర్యలపై డీలర్లకు అవగాహన కల్పించారు. జిల్లాలో యూరియా కు కొరత లేదని ఈ సందర్భంగా కలెక్టర్ పునరుద్ఘాటించారు. అవసరం మేరకు ప్రభుత్వం కేటాయించిందని, ఇందులో 70 శాతాన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, రైతు సేవా కేంద్రాల ద్వారా, మిగిలిన 30 శాతాన్ని ప్రైవేటు డీలర్ల ద్వారా రైతులకు అందుబాటులో ఉంచేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రైవేటు డీలర్లు కూడా రైతులలో ఎలాంటి ఆందోళనకు ఆస్కారం లేకుండా ఎరువులను విక్రయించాలని చెప్పారు. షాపులకు ఎరువులు చేరినప్పటి నుంచి వాటిని రైతులకు విక్రయించే వరకు నిబంధనల ప్రకారం వ్యవహరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎరువుల లభ్యత కు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు ఐ.ఎఫ్.ఎం.ఎస్. సైట్ లో నమోదు చేస్తూ ఉండాలని, ఇదే విషయాన్ని వాటి ధరలతో సహా రైతులకు తెలిసేలా షాపుల ముందు కూడా డిస్ప్లే చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎం.ఆర్.పి. కంటే అధిక ధరలకు యూరియా విక్రయిస్తే చట్టప్రకారం బాధ్యులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రికార్డులు సక్రమంగా నిర్వహించాలని, ఎరువులను కొనుగోలు చేసిన రైతులకు బిల్లులు ఇవ్వాలని పునరుద్ఘాటించారు. రైతుల ప్రయోజనాలను కాపాడేలా ఎరువుల షాపులను తనిఖీ చేసేందుకు రెవిన్యూ, పోలీసులు, ఎన్ఫోర్స్మెంట్, వ్యవసాయ అధికారులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు. జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ మాట్లాడుతూ రైతులకు అవసరమైన ఎరువులను కాలానుగుణంగా అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తల సూచనల మేరకు ఎరువులను వినియోగించేలా రైతులకు అవగాహన కార్యక్రమాలను కూడా నిర్వహిస్తామన్నారు. ఈ క్రమంలోనే ముందుగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశం మేరకు ఎరువుల డీలర్ల తోప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశామన్నారు. యూరియా విక్రయాలతో నానో యూరియా విక్రయాలకు ముడి పెట్టవద్దని ఆయన చెప్పారు. రైతులకు ఆందోళన కలిగించే పరిణామమేదీ డీలర్ల వైపు నుంచి చోటు చేసుకోకుండా చూడాలని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు. డీలర్లకు ఏమైనా సమస్య ఉంటే ప్రభుత్వం దృష్టికి తాము తీసుకువెళ్తామన్నారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.శ్రీనివాసరావు, మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ హరికృష్ణ, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.





## రైతుల ఉసురు కూటమి ప్రభుత్వం కు తగలక తప్పదు

మొదటి పేజి తరువాయి ....

అంద గా వైఎస్ఆర్సిపి పోరు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే చంద్రశేఖర్ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి సంవత్సరం పైనే కావస్తోందని ఇంతవరకు వెలిగొండ ప్రాజెక్టు గురించి పట్టించుకోలేదన్నారు. కనీసం 100 కోట్లు కూడా ఖర్చు పెట్టలేదు అన్నారు. కూటమి ప్రభుత్వంలో యూరియా బ్లాక్ మార్కెట్కు తరలి పోతుందని విమర్శించారు. పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మార్కాపురం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి అన్నా రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పొగాకు,మిర్చి రైతులను ఆదుకోవాలని వారు పండించిన పంటలను గిట్టుబాటు ధరలకు కొనాలన్నారు.పంటలకు గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం వల్లే ఇలా జరుగుతుందన్నారు. గిద్దలూరు వైఎస్ఆర్సిపి ఇన్చార్జి కేపీ నాగార్జున రెడ్డి మాట్లాడుతూ గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో రైతు భరోసా కేంద్రాల ద్వారా ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఎరువులు, విత్తనాలు అందించడం జరిగిందని పంట నష్టపరిహారాన్ని కూడా రైతులకు అప్పటికప్పుడే ఇవ్వడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వంలో అటు విత్తనాల కొరత ఇటు ఎరువుల కొరత వేధిస్తోందన్నారు. ఇదే సమయంలో పంటల బీమా కూడా అధిక భారమైందన్నారు. ప్రభుత్వమే రైతుల తరఫున బీమా చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర నాయకులు వెన్నా హనుమారెడ్డి, షంషీర్ ఆలీబేగ్, మార్కాపురం మాజీ మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, మార్కాపురం,గిద్దలూరు, ఎర్రగొండపాలెం నియోజకవర్గాలకు చెందిన ఎంపీపీలు జడ్పిటిసిలు, సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు,మండల పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు, మహిళా నేతలు పాల్గొన్నారు.

## బీసీల సాధికారతకు నాంది





- నక్క శీను కి ఏపీ రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పదవి
- పార్టీ కోసం కష్టపడ్డ నాయకులకు అందలం....గూడూరి

అగ్నిన్యూస్,పెద్దారవీడు(సెప్టెంబర్9):నియోజకవర్గ ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు కమిట్మెంట్ ఉన్న నాయకుడు ఆయన మాటంటే మాటే. ఎర్రగొండపాలెం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ గా ఆయన బాధ్యతలు చేపట్టిన తర్వాత కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత పార్టీ కోసం ఎవరు కష్టపడతారో వారికే పదవులు.. వైసీపీ నుంచి ఎంత తోపులు వచ్చినా వారిని పార్టీలోకి తీసుకునే ప్రసక్తే లేదు. దయచేసి మన నాయకులు ఎవరు వారికి సిఫార్సు చేయొద్దని తేల్చి చెప్పారు.పార్టీ అధికారంలో లేనప్పుడు ఎన్నో కష్టాలు పడిన మా కార్యకర్తలు ఉన్నారు. వారందరి కృషితో అధికారం వచ్చింది. ఏదైనా లబ్ది ఉంటే వారు అనుభవించాలి తప్ప కొత్తవారికి చోటే లేదని నిర్మొహమాటంగా తెలియజేశారు. ఇచ్చిన మాట ప్రకారం చిన్న వయసు నుండే టిడిపి కార్యకర్త స్థాయి నుంచి మండల నాయకుడుగా, జిల్లా ఐ టిడిపి జిల్లా అధ్యక్షులుగా కష్టపడి పనిచేస్తున్న నక్క శీను నే ఏపీ రోడ్డు డెవలప్మెంట్ డైరెక్టర్ గా ప్రతిపాదించిన గూడూరి ఎరిక్షన్ బాబు తన నిబద్ధతను మరోసారి నిరూపించుకున్నారు. విషయానికొస్తే బాల్యంలోనే రాజకీయాల్లోకి వచ్చి ప్రజాసేవ చేస్తున్న తమ్మడపల్లి గ్రామానికి చెందిన నక్క శీను కే ఏపీ రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా కూటమి ప్రభుత్వం నియమించింది. నక్క శీను ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ కి కీలకమైన ఐ టీడీపీ జిల్లా అధ్యక్షుడిగా పనిచేస్తున్నారు. మండలంలో తెలుగుదేశం పార్టీ కోసం ఎన్నో కష్టాలు పడ్డ నాయకుల్లో ఒకడు అని చెప్పడానికి అతిశయోక్తి లేదు. పార్టీ కోసం కష్టపడిన నక్క శీను వంటి నాయకులకు పదవులు ఇవ్వడం వలన తెలుగుదేశం పార్టీ మీద మరింత నమ్మకం ఏర్పడుతుందని పరిశీలకుల భావన.ఈ సందర్భంగా నక్క శీను మాట్లాడుతూ టిడిపి కార్యకర్తగా, నాయకుడిగా నా ఎదుగుదలకు అన్ని విధాలుగా తోడ్పడిన తమ్మడపల్లి గ్రామ ప్రజలకు, ముఖ్యంగా తన పేరును ఏపీ రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా సిఫార్సు చేసిన నియోజకవర్గ ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబుకు రుణపడి ఉంటానని, భవిష్యత్తులో రెట్టింపు ఉత్సాహంతో పనిచేసి గూడూరి ఎరిక్షన్ బాబు సహకారంతో జిల్లాలో బీసీలను ఐక్యం చేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని నక్కా శ్రీను తెలియజేశారు.

## పాములపాడు, ఈగలపాడు గ్రామాలలో పొలం పిలుస్తుంది



అగ్నిన్యూస్,పొదిలి(సెప్టెంబర్9): మండలంలోని పాములపాడు,ఈగలపాడు గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఖరీఫ్ 2025లో సాగు చేస్తున్న ప్రతి పంటను ఈ పంట నమోదు ప్రక్రియ లోనికి తీసుకొని రావాలి వ్యవసాయ, ఉద్యాన ,పట్టు పరిశ్రమ చెందిన పంటలు సామాజిక వనాలు సోషల్ ఫారెస్ట్ అయిన ఈ పంట నమోదు తప్పనిసరి అని ప్రభుత్వం కల్పించే వ్యవసాయ పథకాలు రాయితీలకు ఈ పంట నమోదు ప్రామాణికమని దీని వలన రైతులకు ఉప యోగాలు ఉన్నాయని మండలవ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు తెలిపారు.కంది పంట లో కలుపు విషయం లో తీసుకోవలిసిన సమగ్ర పంట యాజమాన్య పద్ధతులను గురించి వివరించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని రైతు సేవ కేంద్రాల పరిధి లో గ్రామ పంచాయతీ కార్యదర్శి, గ్రామ రెవెన్యూ అధికారి, గ్రామ వ్యవసాయ సహాయకులు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసి రైతులకు యూరియా వాడకం పై తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమం జరుతున్న కొన్ని గ్రామాల అయిన ఈగలపాడు, పాములపాడు ఏ ఓ, పొదిలి డి. శ్రీనివాసులు, మల్లవరం గ్రామానికి తహసీల్దార్ కృష్ణారెడ్డి, తలమళ్ళ, ఉప్పలపాడు గ్రామలకు యం పి డి ఓ శోభన్ బాబు పర్య వేక్షణ చేసి వారు కూడా రైతులకు యూరియా వాడకం పై సూచనలు చేయడమైనది.యూరియా ఔట్ రిచ్ కార్యక్రమంలో భాగంగా రసాయనక ఎరువులు వాడకం తగ్గిద్దాం నానో ఎరువుల వాడకం అలవాటు చేసుకుందాం అని దీనిలోని భాగంగా యూరియాను పరిమితికి మించి ఒక్కొక్క పంటకు ఎకరానికి నాలుగు, ఐదు బస్తాలు వాడుట విచక్షణ రహితంగా రసాయనిక ఎరువులు వేసి సారవంతమైన భూమిని సాగుకు పనికిరాకుండా పోవుట, పర్యావరణం నాశనం చేయడం, సాగు ఖర్చులు అధిక భాగం ఎరువులకు హెచ్చించి తలకు మించిన ఆర్థిక భారం మోయుట పంటకు అవసరమైన యూరియా మోతాదు లో సగ భాగం యూరియా రూపంలో సగభాగం నానో యూరియా రూపంలో వాడుకోవాలి భూసార పరీక్ష ఫలితాలను బట్టి ఎరువులు వాడుకోవాలని వారు తెలియజేశారు. ద్రవ రూపంలో ఉన్న నానో ఎరువులను అలాగే జీవన ఎరువులను వాడుట అలాగే శాస్త్రవేత్తలు వ్యవసాయ అధికారులు సూచించిన సలహాలు పాటిస్తూ ఎరువులు వాడుకోవాలని తెలియజేశారు.ఎరువులకు పెట్టె ఖర్చులను తగ్గించి నికర ఆదాయం పెంచుకోవాలనిఅధికారులు ఈ కార్యక్రమంలో తెలియజేశారు.అదేవిధంగా వారు మాట్లాడుతూ బ్లాక్ బర్లీ పొగాకు సాగు కూడా ఈ సంవత్సరం ప్రభుత్వం నిషేధంచడం జరిగిందని ఆ పొగాకు సాగు ఏ రైతు కూడా సాగు చెయ్యు కూడదని ముందు జాగ్రత్తగా వారుపొగాకు రైతులకి తెలియచేయడ మైనది.ఈ కార్యక్రమంలో ఆ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

పంతులు
మెస్
ఆర్టిసి బస్టాండ్ దగ్గర, మార్కాపురం

## అధికారుల నిర్ణయాలు ప్రజా శ్రేయస్సు కే: నగర కమీషనర్









- ఉన్నతాధికారుల నిర్ణయమే శిరోధార్యం - ఇ.ఓ
- పొదిలి చిన్న బస్టాండ్ సెంటర్లో బస్ షెల్టర్ ఏర్పాటుకు కమీషనర్ నిర్ణయం
- ఉన్నతాధికారుల అనుమతి లేక పోతే వప్పుకోం

**ఆరునూరైన బస్ షెల్టర్ ఏర్పాటు చేస్తాం...కమీషనర్ కమీషనర్ నిర్ణయానికి పెరుగుతున్న ప్రజాదరణ**

అగ్ని న్యూస్,పొదిలి (సెప్టెంబర్ 9): చిన్న బస్టాండ్ సెంటర్లో మహిళలు,చిన్నారులు, ప్రయాణికులు కనీసం నిలబడటానికి కూడా ప్రదేశం లేక తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. ఇది గమనించిన పొదిలి నగర కమీషనర్ కెఎల్ఎన్ రెడ్డి ప్రయాణికుల అవసర నిమిత్తం తాత్కాలిక బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.కమీషనర్ సూచించిన స్దలం దేవాదాయ శాఖ అధీనంలో ఉండటంతో వారికి తెలియజేశారు. దేవదాయశాఖ ఇ.ఓ నర్ర నారాయణరెడ్డి ఉన్నతాధికారుల అనుమతి తప్పని సరిగా కావాలని మెలిక పెట్టారు. బస్ షెల్టర్ నిర్మాణం తాత్కలికంగా వాయిదా పడింది.కమీషనర్ నిర్ణయానికి ప్రజలు ఏకిభవిస్తున్నా, దేవాదాయ శాఖ అధికారులను తూర్పారపడుతున్నారు.పట్టణంలో దేవదాయ శాఖ స్దలములో అక్రమంగా ఆక్రమించుకొని దశాబ్దాలుగా శాశ్వీత నివాసాలు,వ్యాపార సంస్థలు నెలకొల్పి యదేచ్చగా వ్యాపారాలు చేసుకుంటున్న పట్టించుకొని అధికారులు ప్రజలకు ఉపయెగపడే తాత్కాలిక బస్ షెల్టర్ ఏర్పాటు చేస్తుంటే మెలికలు పెట్టడం ఏంటని ప్రశ్నిస్తున్నారు?? కమీషనర్ వ్యక్తిగత అవసరాలకు అడుగుతున్నడా?? లేక ప్రజావసరాలకు ఉపయెగిస్తున్నరా అనేది గమనించాలని ఇది సరైన పద్ధతి కాదని అభిప్రాయ పడుతున్నారు.ఎర్రటి ఎండలో మహిళలు, ప్రయాణికులు వ్యాపార సంస్థల ముందు నిలబడి బస్సులకొసం వేచి చూస్తు వ్యాపారులు కసురుకుంటున్న తప్పని పరిస్దితిలో నిలబడతున్న విషయం అధికారులు గమించాలని ప్రజలు కోరుతున్నారు.కమీషనర్ తీసుకున్న నిర్ణయం సరైన నిర్ణయమని దేవదాయశాఖ అధికారులు ప్రజలకు ఉపయెగపడే విషాయలలో కొర్రిలు పెట్టడం సబబుకాదనేది వాదన.పట్టణంలోని పొలేరమ్మ, పొదిలమ్మ ఆస్తులు అన్యాక్రాంతం అవుతుంటే నిద్రపొతున్నారా అని ప్రశ్నిస్తున్నారు.కోట్లరూపాయల ఆస్తులు యదేచ్చేగా కబ్జచేసుకొని వ్యాపారాలు కొనసాగిస్తు లక్షలు సంపాదిస్తు దేవదాయశాఖకు చిలిగవ్వ అయినా ఇస్తున్నారా అని అడుగుతున్నారు.



## ప్రమాద బీమా చెక్కును అందజేసిన బాలినేని ప్రణీత్ రెడ్డి, ఇమ్మడి కాశీనాథ్

అగ్నిన్యూస్,మార్కాపురం(సెప్టెంబర్9):పట్టణం నందు ఇటీవల ప్రమాదవశాత్తు మరణించిన జనసేన క్రియాశీలక సభ్యులు ఐతా గురునాథం కుటుంబ సభ్యులకు జనసేన పార్టీ తరుపున జనసేన పార్టీ నాయకులు బాలినేని శ్రీనివాసరెడ్డి తనయులు బాలినేని ప్రణీత్ రెడ్డి, జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ ల చేతుల మీదుగా 5 లక్షల రూపాయల ప్రమాద బీమా చెక్కును అందజేయడం జరిగింది.అలాగే ఇమ్మడి కాశీనాథ్ జనసేన పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంపించిన సందేశాన్ని ఐతా గురునాథం కుటుంబ సభ్యులకు చదివి వినిపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు జడా బాల నాగేంద్ర , రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ, సంతనూతలపాడు ఇంచార్జ్ కందుకూరి బాబు, గిద్దలూరు నియోజకవర్గ ఇంచార్జ్ సాయి బాబు, దర్శి నియోజకవర్గ నాయకులు పాపారావు, అద్దంకి నియోజకవర్గ నాయకులు గోరంట్ల సాయి, మార్కాపురం నియోజకవర్గ జనసేన నాయకులు, యం ఎన్ రెడ్డి, కార్యకర్తలు, వీరమహిళలు పాల్గొన్నారు.

## ఏపీలో నాలుగు దశల్లో స్థానిక సంస్థల ఎన్నికలు



### రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని

అగ్నిన్యూస్,అమరావతి(సెప్టెంబర్9): ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికలను నాలుగు దశల్లో జరుపుతామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని వెల్లడించారు. మంగళవారం అమరావతిలో ఎస్ఈసీ నీలం సాహ్ని మాట్లాడుతూ.. ఈవీఎం లతో ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వంతో సంప్రదిస్తామన్నారు.

### ఎన్నికల నిర్వహణకు షెడ్యూల్

2025 అక్టోబర్ 15 లోగా వార్డుల పునర్విభజన, రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేయాలనీ,అక్టోబర్ 16 నుంచి నవంబర్ 15 లోగా వార్డుల వారీగా ఓటర్ల జాబితాను సిద్ధం చేసి, ప్రచురించాలన్నారు.నవంబర్ 1 నుంచి 15 వ తేదీలోగా ఎన్నికల అధికారుల నియామకం పూర్తి చేయాలనీ,నవంబర్ 16 నుంచి 30 లోగా పోలింగ్ కేంద్రాలు ఖరారు, ఈవీఎంలు సిద్ధం చేయడం, సేకరణ వంటివి పూర్తి చేయాలనీ సూచించారు.డిసెంబర్ 15లోపు రిజర్వేషన్లు ఖరారు చేసి,డిసెంబర్ చివరి వారంలో రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించాలనీ, చివరకు అంటే.. 2026 జనవరిలో ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసి.. అదే నెలలో ఫలితాలు ప్రకటించాలనీ తెలిపారు.

## యూరియా అవుట్ రీచ్ కార్యక్రమం నిర్వహించినసహాయ సంచాలకులు



అగ్నిన్యూస్,త్రిపురాంతకం (సెప్టెంబర్9):మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రాలల్లో మంగళవారం యూరియా అవుట్ రీచ్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు వెంకటరమణ,మండల వ్యవసాయ అధికారి బి సంగమేశ్వరరెడ్డి పాల్గొన్నారు.వ్యవసాయ సహాయ సంచాలకులు వెంకటరమణ మాట్లాడుతూ యూరియా కొరత లేదని మన జిల్లాలో తగిన యూరియా లభ్యత ఉందని తెలిపారు.రైతులు పంటకు కావలసిన ఎరువులు విచ్చలవిడిగా కాకుండా పంటకు సరిపోయ్యే విధంగా తగిన మోతదు లో వేసుకోవాలి అని సూచించారు.రైతులు అవసరానికి మించి ఎరువులు తెచ్చుకొని నిల్వ ఉంచు కుంటున్నారని అలా చెయ్యడం ద్వారా మిగత రైతులకు ఇబ్బంది కలుగుతుంది అని వివరించారు.అదేవిధంగా నానో యూరియా ఎకరానికి 500 ఎం.ఎల్ బాటిల్ వాడుకోవాలి అని,నానో యూరియా వాడటం వలన పంట 70% నత్రజని ని ఉపయోగించుకుంటుంది అని తెలిపారు.మాములు యూరియా అయితే 30% మాత్రమే పంట వినియోగించుకొని మిగిలినది నీటిలో, గాలిలో అవిరై వృధా అవుతుంది అని తెలిపారు.మండల వ్యవసాయ అధికారి సంగమేశ్వర రెడ్డి మాట్లాడుతూ వరి పైరుకు ఎకరానికి 100 కిలోల యూరియా సరిపోతుందనీ అది కూడా 3 దఫాలుగా పంటకు వేసుకోవాలి అని తెలిపారు. ఎరువుల కృత్రిమ కొరత సృష్టించె వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమం లో డిప్యూటీ తహసీల్దార్ కిరణ్, గ్రామ వ్యవసాయ సహాయకలు షేక్ అబిద్ హుస్సేన్,గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.



## రసాయన ఎరువుల వాడకం తగ్గిద్దాం నానో ఎరువులను అలవాటు చేసుకుందాం

అగ్నిన్యూస్,మార్కాపురం (సెప్టెంబర్9):రసాయన ఎరువుల వాడకం తగ్గించి నానో ఎరువులను అలవాటు చేసుకోవాలని, నల్ల బర్లీ పొగాకు సాగు చేయవద్దని సహాయ వ్యవసాయ సంచాలకులు డి బాలాజీ నాయక్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం - వ్యవసాయ శాఖ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మార్కాపురం మండలంలోని అన్నీ రైతు సేవా కేంద్రాల పరిధిలో మంగళవారం రసాయన ఎరువులు వాడకం నల్ల బర్లీ పొగాకు సాగు చేయవద్దని మెుదలగు అంశాలపై విస్తృత స్థాయి అవగాహన సదస్సులను సహాయ వ్యవసాయ సంచాలకులు డి బాలాజీ నాయక్, మండల వ్యవసాయ అధికారి కే బుజ్జి బాయ్ అధ్యక్షతన మూడు జట్లుగా మండలంలోని అన్నీ రైతు సేవా కేంద్రాల పరిధిలోని రైతులకు విస్తృత స్థాయి అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో భాగంగా ఏడిఏ బాలాజీ నాయక్ మాట్లాడుతూ యూరియా మన రైతు సేవా కేంద్రంలో అందుబాటులో ఉందని కావలసిన రైతులు గ్రామ వ్యవసాయ సహాయకులని సంప్రదించి తీసుకోవాలని అదే విధంగా నల్ల బర్లీ పొగాకు సాగు చేయవద్దని ఇతర పంటలు సాగు చేసుకునేలా రైతులకు అవగాహన కల్పించారు. మండల వ్యవసాయ అధికారి బుజ్జిబాయి మాట్లాడుతూ అవసరం మేరకు మాత్రమే ఎరువులు వాడాలని విచక్షణా రహితంగా ఎరువులు వాడరాదని రైతులకు తెలిపారు. అదే విధంగా రైతులు భూసార పరీక్ష ఫలితాలను అనుసరించి మాత్రమే ఎరువులను వాడాలని, ద్రవ రూపంలో ఉన్న నానో యూరియా వాడకం పెంచాలని ఎరువులకు పెట్టే ఖర్చు తగ్గిస్తూ నిఖర ఆదాయాన్ని పెంచుకోవాలని, అధికంగా ఎరువులను వాడటం వలన సారవంతమైన భూమిసాగుకు పనికి రాకుండా, పర్యావరణాన్ని కలుషితం చేస్తూ రైతులకు తలకు మించిన భారంగా అవుతుందని రైతులకు వివరించారు.రైతులు ఎవరు కూడా నల్ల బర్లీ పొగాకు సాగు చేయవద్దని వాటికి బదులుగా ఇతర పంటలు సాగు చేసుకునేలా అవగాహన కల్పించారు. రైతులకు కావలసిన ఎరువులు రైతు సేవా కేంద్రాలలో అందుబాటులో ఉంటాయని వాటి గురించి ఆందోళన చెందనవసరం లేదని వివరించారు.ఈ కార్యక్రమంలో ఐటీసీ టొబాకో తరఫున అశోక్, ఏడిఏ బాలాజీ నాయక్, మండల వ్యవసాయ అధికారి బుజ్జి బాయ్, గ్రామ వ్యవసాయ సహాయకులు, పశుసంవర్థక డాక్టర్, గ్రామ రెవెన్యూ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, రైతులు పాల్గొన్నారు.

## యూరియా ఔట్రీచ్ పై అవగాహన కార్యక్రమం



అగ్నిన్యూస్,తర్లుపాడు(సెప్టెంబర్9):మండలంలోని అన్ని గ్రామాలలో గల రైతు సేవ కేంద్రాలన్నిటిలో మండల వ్యవసాయ అధికారి జ్యోష్న దేవిక,తహసీల్దార్ కెకె కిషోర్ కుమార్, ఎంపీడీవో బుర్రి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో యూరియా ఔట్రీచ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులకు వారు అవగాహన కల్పించారు. అధికంగా యూరియా వేయరాదని, కేవలం రెండు దఫాలు మాత్రం యూరియాని వినియోగించాలన్నారు. అధికంగా యూరియా వినియోగించడం వలన పంటలపై చీడపీడలు ఎక్కువగా ఆశిస్తాయి తద్వారా రైతులకు పురుగుమందులు పిచికారి ఖర్చు ఎక్కువవుతుంది కాబట్టి మోతాదుకు మించి యూరియాను వినియోగించరాదని తెలియజేశారు.యూరియాకు బదులుగా నానో యూరియాను ఉపయోగించడం ద్వారా వాతావరణ కాలుష్యం తగ్గి, ఎరువులు పెట్టుబడి కూడా తగ్గించుకోవచ్చుని, నానో యూరియా పిచికారి చేయటం వలన మానవ ఆరోగ్యంపై ఎటువంటి చెడుప్రభావం ఉండదని సూచించారు. భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా రైతులు ఎరువులను తగిన మోతాదులో వాడాలని తెలియజేశారు.భూసారాన్ని పెంచుకోవడానికి బయో ఫెర్టిలైజర్స్ వాడాలని తెలిపారు.పచ్చిరొట్ట పైర్లను సాగు చేయటం, ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించడం వలన కెమికల్ ఫర్టిలైజర్స్ ఖర్చు,వాడకం తగ్గించుకోవచ్చని తెలియజేశారు.తర్లుపాడు మండలంలో రైతు సేవ కేంద్రాలన్నిటిలో, ప్రైవేట్ డీలర్ల వద్ద సరిపడా యూరియా నిల్వలు ఉన్నందున రైతులు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, వీఆర్వోలు షరీఫ్ ,ఖాసీం వలి, కాశీశ్వర రెడ్డి,పంచాయతీ సెక్రటరీలు బాలకృష్ణ, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## వైసీపీ రాజకీయ స్వార్థంతోనే కొన్ని గ్రామాలను పొదిలి నగర పంచాయతీలో కలిపారు





### - శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి

అగ్నిన్యూస్,పొదిలి(సెప్టెంబర్ 9):వైసీపీ రాజకీయ స్వార్థంతోనే కొన్ని గ్రామాలను పొదిలి నగర పంచాయతీలో కలిపారని శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి తెలిపారు. పొదిలి మండలం లోని కంబాలపాడు, మాదిరెడ్డిపాలెం లో జరిగిన గ్రామసభల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి పాలనలో రాజకీయ స్వార్థంతో పొదిలి నగర పంచాయతీలో కంబాలపాడు, మాదాలవారి పాలెం,నంది పాలెం పంచాయతీలను పొదిలి నగర పంచాయతీలో విలీనం చేయటం జరిగిందని, దీనివల్ల ఆయా గ్రామాల్లో కనీసం ఉపాధి హామీ పనులు లేక ప్రజలు అల్లాడిపోతున్నారని అన్నారు. ఈ మూడు గ్రామాల్లో రైతులు అధికంగా ఉన్నారని దీనివల్ల ఉపాధి పనులు ఆగటంతో ప్రజలకు కనీస భుక్తి లేకుండా పోయిందని అన్నారు.అప్పటి స్వార్థ వైసిపి నాయకులు పాలకులు రాజకీయ స్వార్థంతో ఈ మూడు గ్రామాలను పొదిలి నగర పంచాయతీలో విలీనం ద్వారా మార్కాపురం నియోజక వర్గంలో ప్రతి గ్రామంలో సిసి రోడ్లు, బీటీ రోడ్లు, సైడ్ డ్రైన్స్ మరియు మట్టి రోడ్లు, ఉపాధి హామీ పనులు జరుగుతుంటే వైసిపి స్వార్థ రాజకీయాల కోసం ఈ గ్రామాలను బలి చేశారని కానీ తాము అప్పట్లో కోర్టు లో పిటీషన్ వేయించి స్టే తెచ్చామని అన్నారు. తాను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని కలిసి ఈ మూడు గ్రామాలపై చర్చించానని దానితో ఇప్పుడు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిస్తున్నారని త్వరలోనే ఈ గ్రామాల్లో ఉపాధి హామీ పనులు కచ్చితంగా జరుగుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆ గ్రామ ప్రజలు, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఎంఈవో ఆంజనేయులు కు ఘన సన్మానం



అగ్ని న్యూస్, యర్రగొండపాలెం (సెప్టెంబర్ 9): సెప్టెంబర్ 5వ తేదీ శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి, ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా ఎర్రగొండపాలెం చైతన్యజ్యోతి ఫ్రెండ్స్ సర్కిల్ సభ్యులు, ఎర్రగొండపాలెం మండల విద్యాశాఖ అధికారి అయిన పి ఆంజనేయులు, జిల్లా ఉత్తమ ఎంఈఓ గా ఎంపికై అవార్డు పొందినసందర్భంగా చైతన్య జ్యోతి ఫ్రెండ్స్ సభ్యులు శాలువా దండలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో సభ్యులు మాట్లాడుతూ ఎర్రగొండపాలెం మండలంలో విద్యాశాఖ అధికారిగా ఎంతో సేవ చేశారని అందరికీ విద్య అందించడం కోసం అహర్నిశలు కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైతన్య జ్యోతి సభ్యులైన విట్టా కోటేశ్వర్లు,టీ.వీరాచారి,అడిపి నాగయ్య,పబ్బిశెట్టి రవి, గ్రంధిశిల కృష్ణ, మల్లిపెద్ది రవీంద్రబాబు, బాబుల్ నాయక్, మల్లికార్జున,షేక్ మహబూబ్ బాషా,పఠాన్ ఇమ్రాన్,జ్యోతి ప్రసాదరావు, సి ఆర్ పి కోటి లు పాల్గొన్నారు.

## రైతులు యూరియా కోసం క్యూలో నిలబడితే...బఫే భోజనం కోసం అంటూ మాట్లాడుతారా?

**మొదటి పేజీ తరువాయి ....**

యూరియా బస్తా ఈరోజు రూ.400 నుంచి రూ.600 మధ్యలో కొనాల్సివస్తుందని, బ్లాక్ మార్కెట్‌లో ఒక్కో బస్తాపై రూ 300కు పైగా ఎక్కువ వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇంత కఠోర వాస్తవాలు కళ్ల ముందే కనిపిస్తున్నా, ప్రభుత్వం మాత్రం యూరియా కొరత లేదంటూ బొంకుతోందని ఆక్షేపించింది. అందుకే రైతు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి, బాధ్యతాయుతమైన ప్రతిపక్షంగా ఈ కార్యక్రమం చేపట్టామన్నారు.అంతే కాకుండా అన్నదాత సుఖీభవ పేరుతో ఏటా రూ.20 వేల చొప్పున పెట్టుబడి సాయం చేస్తామన్న కూటమి ప్రభుత్వం, తొలి ఏడాది పూర్తిగా ఎగ్గొట్టి, రెండో ఏడాది కూడా కేవలం రూ.5 వేలు మాత్రమే రైతుల ఖాతాల్లో జమ చేసిందని, అక్కడా దాదాపు 7 లక్షల మంది రైతులకు కోత పెట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉచిత పంటల బీమా లేదని, సున్నా వడ్డీ పంట రుణాలు లేవని, ఇన్‌పుట్ సబ్సిడీ అమలు చేయడం లేదని పేర్కొన్నారు.2019-24 కాలంలో వైయస్ఆర్‌సీపీ జగనన్న ప్రభుత్వంలో ప్రతి రైతుకు భీమా కల్పించామని,పెట్టుబడి సాయంగా రైతు భరోసా అందించి రైతులను ఆదుకున్నామన్నారు.ఆర్బీకేల ద్వారా రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఎరువులు, విత్తనాలు పంపిణీ చేశామని గుర్తు చేశారు.ఈ సందర్భంగా రైతులకు అవసరమైన ఎరువులను వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్‌చేశారు. యూరియా సహా ఎరువుల కొరత లేకుండా చూడాలని రైతుల చెంతకే వాటిని చేర్చాలన్నారు. బ్లాక్ మార్కెట్ ను నియంత్రించి, ఎరువులను పక్కదోవ పట్టిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలనీ, పంటలకు గిట్టుబాటు ధర అందించి ఉచిత పంటల బీమాను పునరుద్ధరించి అందరికీ వర్తింపజేయాలనీ డిమాండ్ చేశారు. వర్షాల కారణంగా దెబ్బతిన్న ప్రాంతాల రైతులకువెంటనే ఇన్ పుట్ సబ్సిడీ ఇవ్వాలని బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, దద్దాల నారాయణ యాదవ్ కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రైతన్నకు బాసటగా వైయస్ఆర్ సీపీ ఉంటదని చెప్పారు.ఈ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చేందుకు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని, రైతులకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బూచేపల్లి వెంకాయమ్మ కే.ఆదేన్న, షేక్ అబ్దుల్ గఫార్, గుంటక తిరుపతిరెడ్డి, వై ఎం ప్రసాద్ రెడ్డి, మడతల కస్తూరి రెడ్డి, గంగసాని హుస్సేన్ రెడ్డి, చప్పిడి సుబ్బయ్య, పెద్దిరెడ్డి ఓకే రెడ్డి, మూడమంచు వెంకటేశ్వర్లు, గంగసాని లక్ష్మి, గాయం సావిత్రి, పులి శాంతి, తమ్మనేని సుజాత, యక్కంటి శ్రీనివాసులు రెడ్డి, గజ్జల వెంకటరెడ్డి, గోపవరపు బొర్రారెడ్డి, కల్లూరి రామిరెడ్డి, గట్ల విజయభాస్కర్ రెడ్డి, భువనగిరివెంకటయ్య,దుగ్గిరెడ్డి ప్రతాపరెడ్డి, మితికాల గురవయ్య, కటికల వెంకటరత్నం, గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి, సూరసాని మోహన్ రెడ్డి, పిల్లి లక్ష్మీనారాయణ రెడ్డి, పోలక సిద్ధారెడ్డి, షేక్ నాయబ్ రసూల్, ఆవుల భాస్కర్ రెడ్డి, డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి, ముల్లంగి శ్రీహరి రెడ్డి, అయిమల్ల నాగమణి, రామనబోయిన శ్రీనివాసులు, రాచపూడి మాణిక్యరావు, గూడూరి అబ్రహం లింకన్, దాసరి మురళి, షేక్ గయాజ్, షేక్ చాంద్ బాషా బుజ్జి, పల్నాటి భాస్కర్ రెడ్డి, పొల్ల సుబ్రహ్మణ్యం తాతపూడి సురేష్, కాకర్ల వెంకటేశ్వర్లు, పోలు జయ రామిరెడ్డి, చిలిపిరెడ్డి సరస్వతి, రేగుల బాలయ్య చౌదరి, దాదిరెడ్డి మాలకొండ రెడ్డి, తూము వెంకటకృష్ణారెడ్డి,వాకమళ్ల రాజశేఖర్ రెడ్డి, తాతపూడి సురేష్, తాతపూడి నాని, సిద్దు వెంకటరెడ్డి, చెరుకుపల్లి రాధాకృష్ణారెడ్డి, మద్ది తిరుపతయ్య,కస్తాల బాలాజీ, సాని కొమ్ము మధుసూదన్ రెడ్డి,సిరుప గోవర్ధన్ రెడ్డి, ఎర్రబల్లి దేవరాజు,నక్క రామకృష్ణ,షేక్ రహీం భాష, పచ్చవ వెంకటసుబ్బయ్య చౌదరి, గుంటూరు వెంకటేశ్వర్లు చౌదరి, బాల మాలకొండ రెడ్డి,పార్టీ అనుబంధ సభ్యులు, సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో



RK అగ్ని న్యూస్ The Power Of Truth


# రసాయన ఎరువుల వాడకం తగ్గిద్దాం

- నానో ఎరువులను వినియోగిద్దాం
- వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు లు




అగ్ని న్యూస్, కనిగిరి (సెప్టెంబర్ 9): జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కనిగిరి మండలంలోని అన్నీ రైతు సేవా కేంద్రాల పరిధిలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రసాయన ఎరువులు వాడకం తగ్గిద్దాం - నానో ఎరువుల వాడకంకు అలవాటు పడదాం. నల్ల బర్లీ పొగాకు సాగు చేయవద్దని అంశాలపై అధికారులు ప్రచారం నిర్వహించారు. మండలంలో తహసిల్దార్ రవి కుమార్, మండల వ్యవసాయ అధికారి షేక్ జైనులాబ్దీన్ , మండల పరిషత్ విస్తరణ అధికారి రామిరెడ్డి, మండల ఉద్యాన అధికారి పి.విష్ణు ప్రియ లు నాలుగు బృందాలుగా ఏర్పడి మండలంలోని అన్నీ రైతు సేవా కేంద్రాల పరిధిలోని రైతులకు విస్తృత స్థాయి అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడం జరిగిందని ఏవో జైనులాబ్దిన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా వంగపాడు పంచాయతీలో కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్ మాట్లాడుతూ రసాయనిక ఎరువులు వాడకం తగ్గించాలని, నానో ఎరువులు వాడకం అలవాటు చేసుకోవాలని రైతులను కోరారు. రైతులు ఎవరు కూడా నల్ల బార్లీ పొగాకు పండించరాదని రైతులకు ప్రభుత్వం కొన్ని పథకాల ద్వారా విత్తనాలు ఎరువులు సబ్సిడీ రూపంలో అందిస్తుందని వాటిని వినియోగించు కోవాలని తెలిపారు. తహశిల్దార్ రవి కుమార్ మాట్లాడుతూ యూరియా మన రైతు సేవా కేంద్రంలో అందుబాటులో ఉందని కావలసిన రైతులు గ్రామ వ్యవసాయ సహాయకులని సంప్రదించి తీసుకోవాలని అదే విధంగా నల్ల బర్లీ పొగాకు సాగు చేయవద్దని ,ఇతర పంటలు సాగు చేసుకునేలా రైతులకు అవగాహన కల్పించారు. మరొక కేంద్రంలో మండల పరిషత్ విస్తరణ అధికారి రామిరెడ్డి మాట్లాడుతూ అవసరం మేరకు మాత్రమే ఎరువులు వాడాలని విచక్షణా రహితంగా ఎరువులు వాడరాదు అని రైతులకు తెలిపారు. అదే విధంగా మండల వ్యవసాయ అధికారి షేక్ జైనులాబ్దీన్ మాట్లాడుతూ రైతులు భూసార పరీక్ష ఫలితాలను అనుసరించి మాత్రమే ఎరువులను వాడాలని, ద్రవ రూపంలో ఉన్న నానో యూరియా వాడకం పెంచాలని ,ఎరువులకు పెట్టే ఖర్చు తగ్గిస్తూ నిఖర ఆదాయాన్ని పెంచుకోవాలని, అధికంగా ఎరువులను వాడటం వలన సారవంతమైన భూమి సాగుకు పనికి రాకుండా మరియు పర్యావరణాన్ని కాలుష్యం చేస్తూ రైతులకు తలకు మించిన భారంగా అవుతుందని రైతులకు వివరించారు. రైతులకు కావలసిన ఎరువులు రైతు సేవా కేంద్రాలలో అందుబాటులో ఉంటాయని వాటి గురించి ఆందోళన చెందనవసరం లేదని వివరించారు.



# గండి చెరువు గండ్లు పూడ్చేందుకు కసరత్తు



అగ్ని న్యూస్, దోర్నాల (సెప్టెంబర్ 9): పెద్ద దోర్నాల మండలంలోని పెద్ద బొమ్మలాపురం చెరువు ఇటీవల కురిసిన వర్షాలకు నిండి అలుగు పారిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా చెరువు కట్టకు క్రింది భగంలో లీకులు ఏర్పడి, చెరువు కట్ట కే ప్రమాదం ఏర్పడుతుందన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇరిగేషన్ అధికారులు అప్రమత్తులై ఈ ఏర్పడిన గండ్లను మరమ్మత్తులు చేసే ప్రయత్నం చేపట్టారు. ఈ మరమ్మత్తులను చేయిస్తున్న అసిస్టెంగ్ ఇంజనీరు పి. వెంకట రామిరెడ్డి ని వివరం అడగ్గా, నాలుగు ట్రాక్టర్ల ఇసుకను తెప్పించి, సుమారు వెయ్యి పాలిథీన్ బ్యాగులకునింపి నీరు లీకవుతున్న ప్రాంతానికి లోతట్టు కట్టకు కూర్చించడం జరిగిందని చెప్పారు. ఇంకా కొన్ని ఇసుక బ్యాగులను రేపు కూడా పరిశీలించి కూరుస్తామని తెలిపారు. ప్రస్తుతానికి పరిస్థితి యధాతథంగా ఉందని, ఒకటి రెండు రోజుల్లో నీటి లీకేజీ ని పూర్తిగా నిలువరించేందుకు ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. చెరువు నీటి సంఘం సభ్యుల సమక్షంలో ఈ మరమ్మత్తులు చేపట్టామని ఆయన తెలిపారు.

## తిండి నారాయణరెడ్డి ని నల్లారెడ్డి రంగారెడ్డి ని పరామర్శించిన మాజి ఎమ్మెల్యే అన్నా






అగ్ని న్యూస్,మార్కాపురం (సెప్టెంబర్ 9): మండలం లోని బోడిచెర్ల గ్రామానికి చెందిన తిండి నారాయణరెడ్డి అనారోగ్యంతో బాధపడుతుండగా విషయం తెలుసుకున్న మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్ సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు, నారాయణ రెడ్డి స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. ఆలాగే మండలం దరిమడుగు గ్రామంలో వెంకట రంగారెడ్డి, ఇటీవల కాలంలో అనారోగ్యానికి గురై హాస్పిటల్ చికిత్స అనంతరం వారి స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటుండగా విషయం తెలుసుకున్న గిద్దలూరు మాజి శాసనసభ్యులు,మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్ సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు నల్లారెడ్డి వెంకట రంగారెడ్డి ని పరామర్శించారు. అన్నా వెంట మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి చెంచిరెడ్డి, నాయకులు బట్టగిరి తిరుపతిరెడ్డి, జవ్వాజి రంగారెడ్డి తదితరులు ఉన్నారు.



# నూతన ఉప రాష్ట్రపతి గా రాధాకృష్ణన్



(అగ్ని ప్రతినిధి, న్యూఢిల్లీ)

భారత నూతన ఉప రాష్ట్రపతి గా సీ.పి. రాధాకృష్ణన్ విజయం సాధించారు. ఈయన పూర్తి పేరు చంద్రాపురం పొన్నుస్వామి రాధాకృష్ణన్. ఈయన 1957లో తమిళ నాడు లో జన్మించారు. 16 ఏళ్ల వయసు నుంచే ఆరెస్సెస్, జనసంఘ్ లో పని చేశారు. 1998, 99 లో కోయంబత్తూరు బీజేపీ నుంచి ఎంపీగా గెలిచారు. 2004, 14, 19 లో ఓడిపోయారు. 2004-07 వరకు తమిళనాడు బీజేపీ అధ్యక్షుడిగా పని చేశారు. 2023 లో ఝార్ఖండ్ గవర్నర్ అయ్యారు. 2024 లో తెలంగాణ గవర్నర్ గానూ అదనపు బాధ్యతలు చేపట్టారు. 2024 జులైలో మహారాష్ట్ర గవర్నర్ గా పని చేశారు. రాధాకృష్ణ న్ విజయం పట్ల ప్రధాని నరేంద్ర మోడీ తో పాటు పలువురు కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రులుమాజీ ముఖ్యమంత్రులు,పార్టీల అధ్యక్షులు అభినందనలు తెలిపారు.







Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)